# ప్రొ. జయశంకర్ తెలంగాణా రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం

## వ్యవసాయ వాతావరణ పరిశోధనా కేంద్రం

## వ్యవసాయ పరిశోధనా సంస్థ రాజేంద్రనగర్

## రాష్ట్ర రైతాంగానికి వాతావరణాధారమైన వ్యవసాయ సలహాలు

తేది: 24.11.2019 (ఆదివారం ఉదయం) వరకు

బులెటిన్ నెం . XXX /93/2019 తేది: 19.11.2019

గడిచిన మూడు రోజులలో రాష్ట్రంలో వాతావరణం ప్రధానంగా పొడిగా ఉంది. పగటి ఉష్ణోగ్రతలు 26-32 డిగ్రీల సెల్సియస్ మరియు రాత్రి ఉష్ణోగ్రతలు 15-24 డిగ్రీల సెల్సియస్ గా నమోదయ్యాయి. హైదరాబాద్ వాతావరణ కేంద్రం వారు అందించిన సమాచారం ప్రకారం రాబోవు ఐదు రోజులలో రాష్ట్రంలో వాతావరణం ప్రధానంగా పొడిగా ఉండవచ్చును. పగటి ఉష్ణోగ్రతలు 29-33 డిగ్రీల సెల్సియస్ మధ్య మరియు రాత్రి ఉష్ణోగ్రతలు 14-23 డిగ్రీల సెల్సియస్ మధ్య నమోదుకావచ్చు.

**వాతావరణాధారమైన వ్యవసాయ సలహాలు**

- రబీ వరినారుని నవంబర్ 15 తరువాత పోయుటకు అనుకూలం. ఎకరాకు సరిపడ నారుమడి ఆకరి దుక్కిలో 500 గ్రా. జింక్ సల్ఫేట్‌ను వేయాలి.

**వరి**

- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు వరిలో సుడిదోమ ఉధృతి పెరిగే సూచనలున్నాయి. దోమ ఉధృతిని బట్టి ఎసిఫేట్ 1.5 గ్రా. లేదా బుప్రోఫెజిన్ 1.6 మి.లీ. మందును లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలి.
- వరిలో గింజ రంగు మారడం నివారించుటకు, 5 మి.లీ. డైకోఫాల్ + 1 మి.లీ. ప్రోపికొనజోల్ లేదా 1 మి.లీ. స్పైరోమేసిఫిన్ + 1 మి.లీ. ప్రోపికొనజోల్ లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు వరిలో కాండంతొలుచు మరియు ఆకు ముడత పురుగు ఆశించుటకు అనుకూలం. పురుగు మరియు తెగులు గమనించినట్లయితే, నివారణకు 0.3 మి.లీ. క్లోరాంట్రనిలిప్రోల్ మందును లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలి.
- వరిలో రెల్లరాల్చు పురుగు గమనించడమైనది. నివారణకు, 1.25 మి.లీ. క్లోరిపైరిఫాస్ 50EC + 1.0 మి.లీ. డైక్లోరోవాస్ మందును లీటరు నీటిలో కలిపి సాయంత్రం వేళల్లో పిచికారి చేయాలి.
- వరిలో బాక్టీరియా ఆకుఎండు తెగులు గమనించడమైనది. నివారణకు 0.4 గ్రా. అగ్రిమైసిన్ లేదా 0.2 గ్రా. ప్లాంటోమైసిన్ మందును 5-7 రోజుల వ్యవధిలో రెండుసార్లు పిచికారి చేయాలి.

**మొక్కజొన్న**

- రబి మొక్కజొన్నలో కత్తెర పురుగు ఆశించినట్లుగా గమనించడమైనది. నివారణకు,
  - విషపు ఎర తయారు చేసుకోవడానికి గాను 10 కిలోల వరి తవుడులో 2 కిలోల బెల్లంను కలిపి 2-3 లీ నీటిని చేర్చి సుమారు 12 గంటల పాటు పులియనిచ్చి మరుసటిరోజు 100 గ్రా. థైడికార్బ్ ను కలుపుకొని ఈ మిశ్రమాన్ని చిన్న చిన్న ఉండలుగా చేసి మొక్క సుడులలో వేసుకోవాలి.

– ఎమమెక్టిన్ బెంజోయేట్ 0.4 గ్రా. లేదా థైమేమిథాక్సాన్ 9.5% + లానుసైహలోత్రిన్ 12.6% - 0.5మి.లీ. లేదా క్లోరాన్‌ట్రినిలిప్రోల్ 0.3 మి.లీ. లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలి.

**ప్రత్తి**

- ప్రత్తిలో రసంపీల్చే పురుగులు గమనించడమైనది. నివారణకు, 0.2 గ్రా. ఎసిటామిప్రిడ్ లేదా 0.2 గ్రా. థయోమిథాక్సామ్ లేదా 1.5 గ్రా. ఎసిఫేట్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు ప్రత్తిలో పొగాకు లద్దె పురుగు ఆశించుటకు అనుకూలం. పురుగు గమనించినచో నివారణకు, 1.5 గ్రా. థయోడికార్బ్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

**కంది**

- కందిలో మారుక మచ్చల పురుగు మరియు శనగపచ్చ పురుగు గమనించడమైనది. నివారణకు,

  **మారుక మచ్చల పురుగు**

  - 2.5 మి.లీ. క్లోరిపైరిఫాస్ లేదా 0.75 మి.లీ. నోవోల్యూరాన్ తో పాటు 1.0 మి.లీ. డైక్లోరోవాస్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

  **శనగపచ్చ పురుగు**

  - శనగ పచ్చ పురుగు లార్వాలను తినుటకు అనుగుణంగా ఎకరాకు 10-15 పక్షి స్థావరాలను ఏర్పరచాలి.
  - శనగ పచ్చ పురుగుల ఉనికిని గమనించుటకు ఎకరాకు 4 లింగాకర్షక బుట్టలను అమర్చాలి.
  - పురుగు గ్రుడ్లు, తొలిదశ లార్వాల నివారణకు, 5 శాతం వేపగింజల కషాయాన్ని 5.0 మి.లీ. లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

**కూరగాయలు**

- కూరగాయ పంటలలో రసం పీల్చే పురుగులు గమనించినట్లైతే, నివారణకు 2 మి.లీ. డైమిథోయేట్ లేదా 1.5 గ్రా. ఎసిఫేట్ లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- వంగలో కొమ్మ మరియు కాయతొలుచు పురుగు గమనించడమైనది. నివారణకు,
  - లింగాకర్షక బుట్టలను అమర్చి పురుగు యొక్క ఉదృతిని పర్యవేక్షించుకోవాలి.
  - పురుగు సోకిన కొమ్మలను త్రుంచి నాశనం చేయాలి.
  - 2 మి.లీ. ప్రొఫెనోఫాస్ లేదా 0.4 గ్రా. ఇమమెక్టిన్ బెంజోయేట్ మందును ఒక లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలి.
- కూరగాయ పంటలలో పొగాకు లద్దె పురుగు గమనించినట్లైతే, నివారణకు 1.25 మి.లీ. నోవాల్యూరాన్ మందును లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలి.
- గత వారం రోజులుగా కురిసిన వర్షాల వలన మిరపలో బాక్టీరియా ఆకుమచ్చ తెగుళ్ళు ఆశించే అవకాశం ఉంది. దీని నివారణకు, 30 గ్రా. కాపర్‌ఆక్సిక్లోరైడ్ + 1 గ్రా. ప్లాంటమైసిన్ మందును 10 లీటర్ల నీటికి కలిపి వారం వ్యవధితో రెండుసార్లు పిచికారి చేయాలి.

**మామిడి**

- ఇటీవల కురిసిన వర్షాల వలన మామిడిలో తేనె మంచు పురుగు, పిండి నల్లి మరియు పొలుసు పురుగుల ఉధృతి గమనించడమైనది. నివారణకు, 2 మి.లీ. డైమిథోయేట్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

ప్రధాన శాస్త్రవేత్త (అగ్రానమి) & అధిపతి

---

ప్రకటన ప్రధాన శాస్త్రవేత్త, వ్యవసాయ వాతావరణ పరిశోధనా కేంద్రం వ్యవసాయ పరిశోధనా సంస్థ రాజేంద్రనగర్ ఫోన్. నెం 040-24016901

**PROFESSORJAYASHANKARTELANGANASTATEAGRICULTURALUNIVERSITY**

**Agro Climate Research Centre (ACRC),**
**Agricultural Research Institute, Rajendranagar, Hyderabad-30.**
**WEATHER BASED AGRO ADVISORIES FOR THE PERIOD ENDING 24.11.2019 (Till Sunday morning)**

**BulletinNo.XXX/93/2019** **Dt:19.11.2019**

During last three days dry weather prevailed over different parts of the State. The maximum and minimum temperatures ranged between 26-32$^0$C and 15-24$^0$C respectively. As per the forecast received from Meteorological Centre, Hyderabad, mainly dry weather may prevail over different parts of the State during next five days. The maximum and minimum temperatures are likely to range between 29-33$^0$C and 14-23$^0$C respectively.

## WEATHER BASED AGRO-ADVISORIES

- For Rabi rice 15$^{th}$ November to 15$^{th}$ December is ideal for nursery. Apply 500 g of Zinc Sulphate for 5 cent of nursery bed as basal.

**Rice**

- Prevailing weather conditions are congenial for the incidence of BPH in rice. Monitor the pest if noticed control it by spraying Acephate @ 1.5 g or Buprofezin @ 1.6 ml per liter of water.
- Incidence of Grain Discoloration is observed in rice. To control, spray Dicofol @ 5ml + Propiconazole @ 1 ml or Spiromesifen @ 1 ml + Propiconazole @ 1 ml per litre of water.
- Prevailing weather conditions are congenial for the incidence of Stem borer and Leaf Folder in rice. If incidence is noticed, to control them by spraying Chlorantriniliprole @ 0.3 ml per liter of water.
- Incidence of climbing cutworm is noticed. To control, spray during the evening hours using Chlorpyriphos 50EC @ 1.25 ml + Dichlorvos @ 1.0 ml per litre of water.
- Incidence of BLB is noticed in rice. To manage the disease spray Agrimycin @ 0.4 g or Plantomycin @ 0.2 g per liter of water twice at 5-7 days interval.

**Maize**

- Incidence of Fall Armyworm (*Spodoptera Frugiperda)* is noticed in Rabi Maize crop. To control,
  - Poison baiting with Thiodicarb (mix 10kg rice bran + 2 kg jiggery + 2-3 liters of water; keep the mixture for 24 hours to ferment and add 100 g Thiodicarb just half an hour before the application in the field). The bait application should be done into the whorl of the plant.
  - Spray Emamectin benzoate @ 0.4 g/liter (@80g/acre) or Chlorantriniliprole @ 0.3 ml (@60ml/acre) per liter of water into the whorl of the plant.

**Cotton**

- Incidence of sucking pests is noticed in Cotton. To control, spray Acetamiprid @ 0.2 g or Thiomethoxim 0.2 g or Acephate @ 1.5 g per litre of water.
- Prevailing weather conditions are congenial for the incidence of *Spodoptera* in Cotton. If noticed control it by spraying Thiodicarb @ 1.5 g per litre of water.

**Redgram**

- The incidence of Maruca and Helicoverpa are noticed. To control,

  **Maruca**

  - Spray Chlorpyriphos @ 2.5 ml or Novaluron @ 0.75 ml along with Dichlorvos @ 1.0 ml per litre of water.

  **Helicoverpa**

  - Arrange 10-15 bird perches per acre to facilitate picking up of larvae
  - Arrange 4 pheromone traps per acre to monitor the pest
  - Spray 5 % NSKE @ 5 ml per liter of water to kill the eggs and early instar larvae

**Vegetables**

- If the incidence of sucking pests is noticed. To control, spray Dimethoate @ 2 ml or Acephate @ 1.5 g per litre of water.
- Incidence of Shoot and Fruit Borer is noticed in Brinjal. To control,
  - Installation of pheromone traps to monitor the fruit and shoot borer
  - Clip the infested shoots and destroy
  - Spray Profenophos @ 2 ml or Emamectin Benzoate @ 0.4g per liter of water
- If the incidence of Spodoptera is noticed in vegetable crops. To control, spray Novaluron @ 1.25 ml per liter of water.
- Prevailing weather conditions are congenial for the incidence of bacterial leaf spot diseases in Chillies. To control, spray Copper-Oxy-Chloride @ 30 g + Plantomycin @ 1 g in 10 liters of water twice in weekly interval.

**Mango**

- Incidence of Hoppers, Mealy Bugs and Scale Insects are noticed in Mango due to recent rains. To control, spray Dimethoate @ 2 ml per liter of water.

**Principal Scientist (Agro) & Head**
**Agro Climate Research Centre (ACRC), PJTSAU,**
**Rajendranagar, Hyd-30.**